

2 లో..

## జిల్లా పరిషత్ పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన డీఈవో

జాతీయ తెలుగు దినపత్రిక


# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

నల్లగొండ

సూర్యాపేట - యాదాద్రి భువనగిరి

శుక్రవారం 30 జనవరి 2026 పేజీలు : 14



## తహశీల్దార్ కార్యాలయంలో ఆకస్మిక తనిఖీ చేసిన సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ

డమనూరు తహశీల్దార్ కార్యాలయంలో గురువారం మిర్యాలగూడ సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తహశీల్దార్ కార్యాలయంలో సిబ్బంది ఉద్యోగులు విధి నిర్వహణలో ఎలాంటి సమస్యలు తలెత్తుతున్నాయి..

2 లో..



## పోచంపల్లిలో కలెక్టర్

# నామినేషన్ల తనిఖీ

- రెండో రోజున 16 నామినేషన్లు దాఖలు

నియమావళి ప్రకారం నామినేషన్ల స్వీకరణ జరగాలి

- కలెక్టర్ హనుమంతరావు

భూదాన్ పోచంపల్లి, జనవరి 29 (ప్రజాజ్యోతి): మున్సిపల్ ఎన్నికల నామినేషన్ ప్రక్రియను నిబంధనలకు అనుగుణంగా, సమర్థవంతంగా నిర్వహించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి హనుమంత రావు అధికారులను ఆదేశించారు. గురువారం భూదాన్ పోచంపల్లి మున్సిపల్ కార్యాలయంలో రెండో రోజు కొనసాగుతున్న నామినేషన్ల స్వీకరణ ...మిగతా 2లో



## బిఆర్ఎస్ పార్టీకి బిగ్ షాక్

7 లో..

## రోడ్డు భద్రతపై ప్రజల్లో

# అవగాహన అత్యంత అవసరం

జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్

రవాణా శాఖ ఆధ్వర్యంలో ఎన్ జి కాలేజ్ నుండి రామ గిరి, క్లాక్ టవర్ వరకు ర్యాలీ

ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి

జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవర్



రోడ్డు భద్రతపై ప్రజల్లో అవగాహన అత్యంత అవసరం అని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అన్నారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్బంగా రవాణా శాఖ ఆధ్వర్యంలో గురువారం ఎన్ జి కాలేజ్ నుండి రామ్ గిరి,క్లాక్ టవర్ వరకు నిర్వహించిన రోడ్డు భద్రత అవగాహన బైక్ ర్యాలీని జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ లు జండా ఊపి ప్రారంభించారు.

# జిల్లా పరిషత్ పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన డీఈవో

**గుండాల, జనవరి 29 (ప్రజా జ్యోతి):**

గుండాల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా విద్యాధికారి కే. సత్యనారాయణ ఆకస్మికంగా తనిఖీ చేశారు. వంటగది, మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు. ఆరో తరగతి విద్యార్థుల తరగతిని సందర్శించి చదివించారు. ఉదయం లౌడ్ రీడింగ్, క్రమమైన హాజరు, సోషల్ మీడియా దూరంగా ఉండాలని సూచించారు. ఉపాధ్యాయులతో సమావేశమై వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి మన్నె అగ్గి రాములు, హెడ్మాస్టర్ గంధం చంద్రకళ, సీఆర్పీ దేవనబోయిన లింగయ్య పాల్గొన్నారు.

# తహశీల్దార్ కార్యాలయంలో ఆకస్మిక తనిఖీ చేసిన సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ

**నిడమానూరు,జనవరి 29 (ప్రజాజ్యోతి ):**

నిడమనూరు తహశీల్దార్ కార్యాలయంలో గురువారం మిర్యాలగూడ సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తహశీల్దార్ కార్యాలయంలో సిబ్బంది ఉద్యోగులు విధి నిర్వహణలో ఎలాంటి సమస్యలు తలెత్తుతున్నాయి.. సిబ్బంది కార్యాలయంలో సమయపాలన పాటిస్తున్నారా..లేదా..అని మిర్యాలగూడ సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ అకస్మిక తనిఖీ చేశారు.అనంతరం తహశీల్దార్ కార్యాలయంలో సిబ్బందితో సమావేశంలో ఆయన మాట్లాడుతూ సమయ పాలన పాటించాలి... లేదంటే ఉద్యోగంలో ప్రమోషన్ లు మిస్ అవుతారని హెచ్చరించారు.అదేవిధంగా రికార్డు లను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.అదేవిధంగా సిబ్బంది కొరత ఉంటే వెంటనే సిబ్బందిని నియమిస్తామని తహశీల్దార్ జంగాల కృష్ణయ్య కు తెలిపారు.అనంతరం వెనిగండ్ల సిలింగ్ భూమి సంబంధించిన రైతులు తహశీల్దార్ కార్యాలయం ఎదుట సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ ను కలిసి సమస్యలు విన్నవించారు.సబ్ కలెక్టర్



అమిత్ నారాయణ మాట్లాడుతూ త్వరలోనే సిలింగ్ భూమి సంబంధించిన రైతులు సమస్యలను పరిష్కరించడానికి కృషి



చేస్తామని హామీ ఇచ్చారు.ఆయన వెంట తహసీల్దార్ జంగాల కృష్ణయ్య, డిప్యూటీ తహసీల్దార్ హరిచంద్ర ప్రసాద్,ఆర్ఐలు ,జిపివోలు, కార్యాలయం సిబ్బంది, తదితరులు,పాల్గొన్నారు.

# పోచంపల్లిలో కలెక్టర్ నామినేషన్ల తనిఖీ

**- రెండో రోజున 16 నామినేషన్లు దాఖలు**

**నియమావళి ప్రకారం నామినేషన్ల స్వీకరణ జరగాలి**

**- కలెక్టర్ హనుమంతరావు**

(మొదటి పేజీ తరువాయి)

ప్రక్రియను ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా వివిధ వార్డు స్థానాలకు ఎన్ని నామినేషన్లు దాఖలయ్యాయన్న వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. నామినేషన్ పత్రాల స్వీకరణ నిబంధనలకు అనుగుణంగా జరుగుతోందా లేదా అన్నదాన్ని పరిశీలించారు. నామినేషన్ కేంద్రాల్లో ఏర్పాటు చేసిన సదుపాయాలు, హెల్ప్‌డెస్క్‌ల పనితీరును పరిశీలించి అభ్యర్థులకు సరైన మార్గనిర్దేశం అందుతోందా అని తెలుసుకున్నారు. అభ్యర్థులు సమర్పించిన నామినేషన్ పత్రాలు, వాటికి జతచేసిన ధృవపత్రాలు, సంబంధిత రిజిస్టర్లను జిల్లా ఎన్నికల అధికారి క్షుణ్ణంగా పరిశీలించారు. నామినేషన్ల స్వీకరణ సమయంలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని అధికారులకు సూచించారు. నామినేషన్ పత్రాలకు జతచేయాల్సిన అన్ని ధృవపత్రాలు సరిగా ఉన్నాయా లేదా అన్నది తప్పనిసరిగా తనిఖీ చేయాలని ఆదేశించారు. నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ సజావుగా, పారదర్శకంగా కొనసాగాలని, ఎన్నికల నిర్వహణలో నిర్లక్ష్యం ఉండకూడదని అధికారులకు పలు సూచనలు చేశారు. ఎన్నికల సంబంధిత నివేదికలను టీ--పోల్ యాప్‌లో క్రమం తప్పకుండా అప్లోడ్ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కె. అంజన్ రెడ్డి, తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి, ఎంపీడీఓ ఆర్. భాస్కర్, డిప్యూటీ తహసీల్దార్ నాగేశ్వరరావు, ఆర్ఐ వెంకట్ రెడ్డి తదితర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

ఇదిలా ఉండగా, గురువారం రెండో రోజు మొత్తం 16 నామినేషన్లు దాఖలైనట్లు మున్సిపల్ కమిషనర్ కె. అంజన్ రెడ్డి తెలిపారు. 1వ వార్డు నుంచి దోరగండ్ల మౌనిక (బీఆర్ఎస్), గుండ్ల నవనిత (కాంగ్రెస్), మంజుల శ్రీరామ్ (బీజేపీ)





నామినేషన్లు దాఖలు చేశారు. 2వ వార్డు నుంచి కొండమడుగు ఎల్లస్వామి (కాంగ్రెస్), కొండమడుగు రవి (బీఆర్ఎస్), 3వ వార్డు నుంచి రావుల జంగయ్య (కాంగ్రెస్) నామినేషన్ సమర్పించారు. అలాగే 5వ వార్డు నుంచి బత్క శంకర్ (కాంగ్రెస్), బడుగు శ్రీకాంత్ (బీజేపీ), 6వ వార్డు నుంచి గంజి జయమ్మ (కాంగ్రెస్), దోర్నాల సంగీత (బీజేపీ), 8వ వార్డు నుంచి దేవరాయ కుమార్ (కాంగ్రెస్), దేవరాయ శివలింగం (బీఆర్ఎస్), 9వ వార్డు నుంచి భోగ భానుమతి (కాంగ్రెస్), 10వ వార్డు నుంచి తంగేళ్ల అండాలు (బీజేపీ), 12వ వార్డు నుంచి సాయి కృష్ణ ఇడెమ్ (బీజేపీ), 13వ వార్డు నుంచి చింతకింది శ్వేత (బీఆర్ఎస్) నామినేషన్లు దాఖలు చేసినట్లు తెలిపారు.

# రోడ్డు భద్రతపై ప్రజల్లో అవగాహన అత్యంత అవసరం

**జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్**

**రవాణా శాఖ ఆధ్వర్యంలో ఎన్ జి కాలేజ్ నుండి రామ గిరి, క్లాక్ టవర్ వరకు ర్యాలీ**

**ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి**

**జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవర్**

**నల్గొండ జనవరి 29 (ప్రజా జ్యోతి ప్రతినిధి)**

రోడ్డు భద్రతపై ప్రజల్లో అవగాహన అత్యంత అవసరం అని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అన్నారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా రవాణా శాఖ ఆధ్వర్యంలో గురువారం ఎన్ జి కాలేజ్ నుండి రామ్ గిరి,క్లాక్ టవర్ వరకు నిర్వహించిన రోడ్డు భద్రత అవగాహన బైక్ ర్యాలీని జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ లు జండా ఊపి ప్రారంభించారు. కలెక్టర్ మాట్లాడుతూ.. రోడ్డు ప్రమాదాల వల్ల అనేక మంది విలువైన ప్రాణాలను కోల్పోతున్నారని, ఇది అత్యంత ఆందోళనకరమని అన్నారు.రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రజల్లో అవగాహన పెంపొందించడమే జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల ప్రధాన లక్ష్యమని తెలిపారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, నాలుగు చక్రాల వాహనదారులు సీట్‌బెల్ట్ వాడాలని సూచించారు. ముఖ్యంగా యువత ట్రాఫిక్ నిబంధనలను కచ్చితంగా పాటిస్తూ ఇతరులకు ఆదర్శంగా నిలవాలని కోరారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ.. అధిక వేగం, మద్యం సేవించి వాహనం నడపడం, మొబైల్ ఫోన్ వినియోగిస్తూ డ్రైవింగ్ చేయడం రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణాలని అన్నారు. ఒక్క క్షణ నిర్లక్ష్యం జీవితాంతం పశ్చాత్తాపంగా మారుతుందని హెచ్చరించారు. ట్రాఫిక్ పోలీసుల సూచనలను గౌరవిస్తూ, రహదారిపై శాసనబద్ధంగా ప్రయాణించడమే సురక్షిత జీవనానికి మార్గమని పేర్కొన్నారు. జిల్లా రవాణా శాఖ డిప్యూటీ కమిషనర్ ఎన్ . వాణి, డిటివో లావణ్య, డీఎస్పీ శివరాం రెడ్డి, ఎం వి ఐ కొండయ్య, మల్లికార్జున్ రెడ్డి, స్వప్న ,యువకులు ఈ బైక్ ర్యాలీలో పాల్గొన్నారు.



# తెలుగు బోధనలో నాణ్యత పెంచాలి -- డీఈవో కె. సత్యనారాయణ



**గుండాల, జనవరి 29 (ప్రజా జ్యోతి):**

గుండాల ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న తెలుగు ప్రాథమికోన్నత పాఠశాలల స్థాయి సముదాయ సమావేశాన్ని జిల్లా విద్యాధికారి కె. సత్యనారాయణ ఆకస్మికంగా సందర్శించారు. సీ గ్రేడ్ విద్యార్థులను ఉత్తీర్ణులు అయ్యేలా ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ఈ ఏడాది ఎస్ఎస్సి ఫలితాల్లో జిల్లాను ప్రథమ స్థానంలో నిలపాలని ఉపాధ్యాయులను కోరారు. విద్యార్థులను మంచి పౌరులుగా తీర్చిదిద్దడం భాషా ఉపాధ్యాయుల ప్రధాన బాధ్యత అని అన్నారు. కార్యక్రమంలో ఎంఈవో అగ్గి రాములు, ప్రధానోపాధ్యాయురాలు చంద్రకళ, ఆర్పీలు, సీఆర్పీలు పాల్గొన్నారు.

# సీఎం కప్ మండల స్థాయి పోటీలు గుండాలలో క్రీడా సంబరాలు

## 30, 31 తేదీల్లో మండల స్థాయి క్రీడా పోటీలు.

**గుండాల, జనవరి 29 (ప్రజా జ్యోతి):**

సీఎం కప్--2026 కార్యక్రమంలో భాగంగా గుండాల మండలంలో మండల స్థాయి క్రీడా పోటీలను ఈ నెల 30, 31 తేదీల్లో గుండాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించనున్నట్లు మండల అభివృద్ధి అధికారి(ఎంపీడీవో) చండీరాణి తెలిపారు. వివిధ క్లస్టర్లలో విజయం సాధించిన క్రీడాకారుల కోసం నిర్వహించనున్న ఈ పోటీల్లో వాలీబాల్ (యు/18 బాలురు, బాలికలు), కబడ్డీ (సీనియర్స్--85 కిలోలు, 75 కిలోలు పురుషులు, మహిళలు), ఖో-ఖో (సీనియర్స్), అథ్లెటిక్స్, యోగా విభాగాల్లో పోటీలు



జరగనున్నాయి. గుండాల, పెద్దపడిశాల, సీతారాంపురం, వెల్మజాల, సుద్దాల క్లస్టర్ల ఇన్చార్జీలు తమ తమ క్రీడా జట్లను సకాలంలో హాజరు పరచాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి మన్నే అగ్గి రాములు, వ్యాయామ ఉపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు. మండల స్థాయికి ఆన్‌లైన్‌లో నమోదు చేసుకున్న క్రీడాకారులు మాత్రమే ఈ పోటీలకు అర్హులని అధికారులు స్పష్టం చేశారు. ఈ పోటీల్లో గెలుపొందిన క్రీడాకారులను నియోజకవర్గ స్థాయి పోటీలకు పంపించనున్నట్లు తెలిపారు.

# ఫిబ్రవరి 12 న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలి.. కార్మిక సంఘాల పిలుపు

**తుంగతుర్తి, జనవరి 29, (ప్రజా జ్యోతి):**

కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న కార్మిక కర్షక వ్యతిరేక విధానాలకు నిరసనగా ఫిబ్రవరి 12న జరిగే సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని ఐఎఫ్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి గంట నాగయ్య, ఏఐటియుసి జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి రాజా రామ్ పిలుపు ఇచ్చారు. గురువారం మండల కేంద్రంలో నిర్వహించిన కార్మిక సంఘ సమావేశంలో ముఖ్య అతిధులుగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... శ్రమశక్తి నీతి పేరుతో దేశ కార్మిక వర్గ శ్రమశక్తిని కారు చౌకగా పెట్టుబడుదారులకు, కార్పొరేట్లకు మల్టీనేషన్ కంపెనీలు కొల్లగొట్టడానికి మోడీ ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్ లను రూపొందించారని ఇది కార్మిక వర్గానికి తీవ్ర వ్యతిరేకమైనవని అన్నారు. 29 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడులుగా కుదించి కార్మిక హక్కులను హరించే విధంగా మోడీ ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని అన్నారు. బిజెపి ప్రభుత్వానికి కొడులు తప్ప కార్మిక చట్టాలు ఇష్టం ఉండదని అన్నారు. లేబర్ కోడులలో రాసిన ప్రకటిత అంశాలు ఎలా ఉన్నా సారాంశంలో ఒక వర్గానికి మరో వర్గం కట్టుబడి ఉండాలని బిజెపి కోరుకుంటుందని ఇవే అంశాలు దీనిలో పొందుపరిచారని అన్నారు. కోడుల వలన కార్మికుల బతుకులు ఉజ్వలంగా ఉంటున్నాయని, ఆత్మ నిర్భర్ లో భాగంగా కొత్త హక్కులు కల్పిస్తున్నామని చెప్పడం పచ్చి బూటకమని, చట్టాల స్థానంలో కొడులు తేవడం అంటే కార్మికుల చేతులకు సంకెళ్లు వేయడమేనని అన్నారు. కార్మిక సంఘాలు ఏర్పాటు చేసుకోవడం యాజమాన్యాలతో బేర సారలు చేసుకోవడం, సమ్మె చేసుకునే హక్కు,పని గంటలు పెంచి కార్మిక వర్గం పై భారం మోపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.



రూ.15000 వేలు వేతనం పొందే కార్మికులు,కేంద్ర ప్రభుత్వ సంస్థల్లో పనిచేసే కార్మికులు కార్మికులుగా గుర్తించబడరని అన్యాయం అన్నారు. కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్, స్కీమ్ వర్కర్ల ను ఉద్యోగులుగా ట్రీట్ చేస్తూ కార్మిక చట్టాలు వీరికి వర్తించకుండా దూరం చేయనున్నారని విమర్శించారు. వేతనాల పెంపు యాజమాన్యాల దయాదాక్షణలపై ఆధారపడే విధంగా దీనిలో చేర్చారని దుయ్యబట్టారు. కార్మికులు ఎన్నో ఏళ్ల నుండి పోరాటం చేసి సాధించుకున్న హక్కులను ,చట్టాలను కాలరాస్తున్నారని లేబర్ కోడ్ లకు వ్యతిరేకంగా ఫిబ్రవరి 12న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో కార్మిక వర్గం పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో టి యు సి ఐ జిల్లా అధ్యక్షులు గొడ్డలి నరసయ్య, ఐఎఫ్ టి యు జిల్లా ఉపాధ్యక్షులు కునుకుంట్ల సైదులు, ఏఐటీయూసీ నియోజకవర్గ గౌరవ అధ్యక్షుడు కోటా రామస్వామి,పాల్వాయి పున్నయ్య,మనోజ్,నరసయ్య, టి యు సి ఐ నాయకులు మామిడి సుధాకర్,గుండగాని వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# మోట కొండూరులో పలు కుటుంబాలను పరామర్శించిన మాజీ ప్రభుత్వ విప్



**ఆలేరు జనవరి 29 (ప్రజా జ్యోతి)**

యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలానికి చెందిన సీత ఇస్తారీ భార్య అనారోగ్యంతో బాధపడుతుండగా వారి నివాసంలో మాజీ ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి ఆరోగ్య పరిస్థితులు తెచ్చుకున్నారు. అదేవిధంగా రాయకుంత పల్లి గ్రామానికి చెందిన అనంతరెడ్డి మాతృమూర్తి ఇటీవల మరణించడంతో వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు

# ఎమ్మార్పీఎస్ యాదాద్రి జిల్లా సదస్సును జయప్రదం చేయండి

**ఆలేరు జనవరి 29 (ప్రజా జ్యోతి)**

గత మూడు దశాబ్దాలకు పైగా మాదిగ సంక్షేమం గురించి అహర్నిశలు శ్రమిస్తున్న రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపయ్య మాదిగ ఆదేశానుసారం గురువారం యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలం అమ్మనబోలు గ్రామంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథులుగా మాదిగ యువసేన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ క్యాసగల్ల రమేష్ మాదిగ హాజరై మాట్లాడుతూ. అనేక సంవత్సరాలుగా మాదిగ జాతి అణచివేతకు గురై సామాజికంగా వెలివేయబడిన దళితుల అభివృద్ధి కొరకు ఈ ప్రభుత్వం ఎస్సీ కార్పొరేషన్కు పదివేల కోట్ల రూపాయలు వెంటనే కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా భూమిలేని ప్రతి మాదిగ కుటుంబానికి మూడు ఎకరాల భూమిని పంపిణీ చేయాలని అన్నారు. చేవెళ్ల డిక్లరేషన్ లో భాగంగా ప్రతి దళిత కుటుంబానికి అంబేద్కర్ అభయహస్తం కింద 12 లక్షల రూపాయలను ఇవ్వాలని ప్రభుత్వానికి గుర్తు చేశారు.

యాదాద్రి జిల్లాలో గత ప్రభుత్వం ఇచ్చినటువంటి దళిత బంధు పథకంలో పెండింగ్లో ఉన్న దళిత బంధు నిధులను వెంటనే విడుదల చేయాలని కోరారు. పై విషయాలపై ఫిబ్రవరి మూడో తారీఖున యాదగిరిగుట్టలో ఏర్పాటుచేసిన జిల్లా సదస్సును ఎమ్మార్పీఎస్ శ్రేణులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు తదనంతరం మాదిగ యువసేన నూతన కమిటీని ఎన్నిక చేశారు. అధ్యక్షునిగా క్యాసగళ్ల అనిల్ ను ఏకగ్రీవంగా ఎన్నిక చేశారు. ఉపాధ్యక్షులుగా క్యాసగళ్ల వంశీ, సాయి, ప్రధాన కార్యదర్శిగా బక్క సాయి తేజ, కార్యదర్శిగా మామిడాల ప్రభాకర్, బక్క నరేష్, కార్యవర్గ సభ్యులుగా వెంకట్, సాయి, భాను, సందీప్ ఉదయ్ బొజ్జ కరుణాకర్, హరీష్, ఎర్రవెల్లి హేమంత్, సందీప్, మామిడాల ప్రశాంత్, గంధ మల్ల కిరణ్ కుమార్, లను ఎంపిక చేశారు.



# తండాల సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది -ఎమ్మెల్యే బి ఎల్ ఆర్






## లావుడి తండాలో నూతన పంచాయతీ భవనం ప్రారంభోత్సవం

**మిర్యాలగూడ, జనవరి 29,( ప్రజాజ్యోతి ):**

తండాల సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్)అన్నారు. గురువారం మిర్యాలగూడ మండలంలోని లావుడి తండాలో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ తో కలిసి ప్రారంభించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే సంక్షేమమని అన్నారు. ఎమ్మెల్సీ శంకర్ నాయక్ మాట్లాడుతూ అన్ని రంగాలలో రాష్ట్రాన్ని అభివృద్ధి చేసేందుకు రేవంత్ సర్కార్ కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు ధీరావత్ స్కైలాబ్ నాయక్, గ్రామ సర్పంచ్ లావుడి శ్రీహరి, ఎంపీడీవో శేషగిరి శర్మ, పంచాయతీ కార్యదర్శి వాణి, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆలేరు మున్సిపాలిటీలో 25 నామినేషన్లు దాఖలు .. ఎన్నికల అధికారి కృష్ణారెడ్డి

**ఆలేరు జనవరి 29( ప్రజా జ్యోతి)**





యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపాలిటీ పరిధిలోని 12 వార్డులకు గాను 25 మంది నామినేషన్లు దాఖలు చేశారని ఎన్నికల అధికారి కృష్ణారెడ్డి అన్నారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ టిఆర్ఎస్ పార్టీ నుండి 10మంది , కాంగ్రెస్ 6 మంది బిజెపి పార్టీ నుండి 6 మంది ఇండిపెండెంట్ 3 నామినేషన్లు మున్సిపాలిటీలో ఏర్పాటుచేసిన కౌంటర్ల ద్వారా నామినేషన్లు స్వీకరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ఆంజనేయులు, ఎంపీడీవో సత్యాంజనేయ ప్రసాద్, మున్సిపల్ మేనేజర్ జగన్మోహన్, ఆర్వోలు వెంకటేష్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## సబ్సిడీపై వ్యవసాయ పరికరాల పంపిణీ:ఏవో మునికృష్ణ

**నిడమానూరు, జనవరి 29(ప్రజాజ్యోతి)**

: నిడమనూరు మండలంలోని రైతులకు సబ్సిడీపై వ్యవసాయ పరికరాలు పంపిణీ చేస్తున్నట్లు ఏవో మునికృషయ్య తెలిపారు. వ్యవసాయ శాఖ ద్వారా బ్యాటరీ పంపులు, పెట్రోల్ పంపులను అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ పరికరాలు కావాల్సిన రైతులు నేరుగా వ్యవసాయ అధికారి కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



## ఎర్రబెల్లి లింగమంతుల జాతరకు అభివృద్ధి పనులు ప్రారంభం

నిడమానూరు,జనవరి 29 (ప్రజాజ్యోతి) :రెండేళ్లకోసారి యాదవుల ఇష్టదైవమైన ఎర్రబెల్లి లింగమంతుల స్వామి జాతర సందర్భంగా



ముందస్తుగా గురువారం లింగమంతుల జాతర అభివృధి పనులను ఆలయ ఛైర్మన్ మన్నెం వెంకన్న, సర్పంచ్ ఐతగోని మధు గౌడ్ లు కలిసి ప్రారంభించారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ముందుగానే పనులు చేపట్టారు. రోడ్డు మార్గంలో కంప చెట్లని తొలగించి, నీటి సదుపాయం కల్పించారు. విద్యుత్ సమస్యలు లేకుండా గుట్ట మీదికి విద్యుత్ లైన్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఛైర్మన్ మన్నెం వెంకన్న, సర్పంచ్ ఐతగోని మధు,ఆలయ కమిటీ సభ్యులు తదితరులు,పాల్గొన్నారు.

## మోత్కూర్ మున్సిపాలిటీ ఎనిమిదో వార్డ్ లో సిపిఎం అభ్యర్థి కూరపాటి జయమ్మ రాములు నామినేషన్



**మోత్కూరు జనవరి 29 (ప్రజాజ్యోతి)**

యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మున్సిపాల్టీ 8వ వార్డులో బీఆర్ఎస్ బలపరిచిన సీపీఐ(ఎం) అభ్యర్థిగా కూరపాటి జయమ్మ--రాములు నామినేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు, మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు, రైతు సంఘం జిల్లా నాయకులు పైళ్ల యాదిరెడ్డి, టౌన్ కార్యదర్శి రాచకొండ రాములమ్మ, జిల్లా కమిటీ సభ్యులు మద్దెపురం రాజు, ఆత్మకూర్ మండల కార్యదర్శి వేముల బిక్షం, కూరపాటి రాములు, పోచం లక్ష్మణ్, పోచం వీణా, కూరెళ్ల నర్సింహా, కూరపాటి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## నల్గొండలో కాంగ్రెస్ పార్టీ కి షాక్

### 5 వ డివిజన్ నుండి బి ఆర్ ఎస్ పార్టీలోకి భారీ చేరికలు

**నల్గొండ జనవరి 29 (ప్రజా జ్యోతి)**



నలగొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి సమక్షంలో పట్టణంలోని 5 వ డివిజన్ కు చెందిన,పున్న రాజేశ్వరి వెంకన్న, నల్లగొండ అశోక్, వనపర్తి రాము, చామల వంశీకృష్ణ,చిలుకూరు ప్రసాద్ తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు బిఆర్ఎస్ పార్టీలో చేరారు.కంచర్ల వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ అధ్యక్షులు రేగట్టె మల్లికార్జున రెడ్డి, పట్టణ పార్టీఅధ్యక్షులు భువనగిరి దేవేందర్, జమాల్ ఖాద్రి, కందుల లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.



# కోదాడ మండలంలో కలకలం

## ఆరేళ్ల పాప పై అత్యాచారయత్నం?

**కోదాడ రూరల్.జనవరి 29 (ప్రజాజ్యోతి)**

సూర్యపేట జిల్లా కోదాడ మండలంలోని ఓ గ్రామంలో చోటుచేసుకున్న మైనర్ బాలికపై అత్యాచారయత్నం ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఆరు సంవత్సరాల మైనర్ బాలికపై అదే గ్రామానికి చెందిన సుమారు 20 ఏళ్ల యువకుడు అత్యాచారయత్నానికి పాల్పడ్డట్లు తెలుస్తోంది. వివరాల్లోకి వెళితే కాపుగల్ గ్రామానికి చెందిన మైనర్ బాలికను ఒంటరిగా చూసిన నిందితుడు ఆమెపై దాడికి ప్రయత్నించినట్లు కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాలిక తీవ్రంగా భయభ్రాంతులకు గురికావడంతో కుటుంబ సభ్యులు తొలుత విషయం బయటకు చెప్పలేకపోయారని సమాచారం.

**నిందితుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్**

అనంతరం బాలిక ఆరోగ్యం, మానసిక పరిస్థితి మరింత క్షీణించడంతో ఘటనను వెలుగులోకి తీసుకొచ్చారు. సమాచారం అందుకున్న పోలీసులు.. కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. నిందితుడిని అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టినట్లు పోలీసులు తెలిపారు. బాలికకు వైద్య పరీక్షలు నిర్వహించడంతో పాటు కౌన్సెలింగ్ కూడా అందిస్తున్నారు. ఈ ఘటన గ్రామంలో తీవ్ర కలకలం రేపింది. చిన్నారుల భద్రతపై తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నిందితుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

## మున్సిపాలిటీలో ఎన్నికల సందడి

**ఆలేరు జనవరి 29 (ప్రజా జ్యోతి)**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో గురువారం రెండో రోజు మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ జోరుగా సాగింది. ఈ సందర్భంగా ఆర్డీవో కృష్ణారెడ్డి మాట్లాడుతూ నామినేషన్ల దాఖలు శుక్రవారం ఐదు గంటల వరకు అవకాశం ఉందని వారు తెలిపారు. ఐదు గంటల వరకు మున్సిపల్ కార్యాలయం ఆవరణ లోపల ఉన్న వారికి అవకాశం ఇస్తామని చెప్పారు. అందుకు ప్రతి ఒక్క నామినేషన్ వేసే అభ్యర్థి పత్రాలు సరిగ్గా చూసుకొని లోపలికి రావాలన్నారు. బుధవారం గురువారం నామినేషన్ వేసిన అభ్యర్థులు శుక్రవారం కచ్చితంగా వేసిన నామినేషన్లు సరిచూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సత్యాంజనేయ ప్రసాద్, హేమంత్ కుమార్, వెంకటేష్, మున్సిపల్ మేనేజర్ జగన్మోహన్ తదితరులు పాల్గొన్నారు



# నిర్లక్ష్యంతో వాహనాలను నడపొద్దు.





## డ్రైవర్లు ఆరోగ్యాలను కాపాడుకోవాలి – డి టి సి వాణి

**మిర్యాలగూడ,జనవరి 29,( ప్రజాజ్యోతి ):**

వాహనాలను అజాగ్రత్తగా నడిపి మనపై ఆధారపడిన కుటుంబ సభ్యులను ఒంటరి వాళ్లను చేయవద్దని నలగొండ డిటిసి వాణి, డిటిఓ లావణ్య, మిర్యాలగూడ ఎంవిఏ చంద్రశేఖర్ గౌడ్ లు అన్నారు. రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా గురువారం మిర్యాలగూడలో లారీ అసోసియేషన్ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన హెల్త్ క్యాంపులో 300 మంది డ్రైవర్లకు, క్లీనర్లకు హెల్త్ చెకప్ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూవాహనాలు నడిపేటప్పుడుకచ్చితంగా ఆరోగ్య జాగ్రత్తలను తీసుకొని వెళ్లాలని కోరారు.ఆరోగ్యం పట్ల ఏమాత్రం నిర్లక్ష్యం వహించిన వాహనములో ప్రయాణించే అనేకమందికి జరగరాని ప్రమాదం జరిగితే భారీ మూల్యం చెల్లించాల్సి వస్తుందని తెలిపారు. డ్రైవింగ్ చేస్తున్నప్పుడు పక్కవారితో అనవసరమైన మాటలు మాట్లాడటం,సెల్ ఫోన్ మాట్లాడుతూ,మద్యం సేవించి వాహనాల నడపడం మంచిది కాదన్నారు. ప్రభుత్వం రోడ్డు భద్రత విషయములో అనేక సంస్కరణలు తీసుకొస్తున్నప్పటికీ మనం




వాటిని పాటించకుండా నిర్లక్ష్యం వహిస్తున్నామని అందుకే ప్రమాదాలు ఎక్కువగా సంభవిస్తున్నాయని తెలిపారు. వేగం కంటే గమ్యస్థానం ముఖ్యమని భావించి సురక్షితమైన ప్రయాణం అందరికీ శుభ ప్రధమనీ తెలిపారు. అదేవిధంగా ప్రతి వాహనానికి ఫిట్నెస్, ఇన్సూరెన్స్, టైర్లు, ఇతర అంశాలన్నిటిని ఎప్పటికప్పుడు చెక్ అప్ చేసుకుని వాహనాలను నడపాలన్నారు. కార్యక్రమంలో ఎం వి ఐ మల్లికార్జున్, ఏ ఎన్ వి ఐ సతీష్, అలీ తోపాటు మెడికల్ సిబ్బంది ఉన్నారు. అనంతరం అభ్యాస్ టెక్నో స్కూల్లో భద్రత మాసోత్సవాలు నిర్వహించి, రోడ్డు నిబంధనలపై అవగాహన కల్పించారు. విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు.

## సాయి మందిరంలో ప్రత్యేక పూజలు, అన్నదాన కార్యక్రమం

**కోదాడ రూరల్.జనవరి 29( ప్రజాజ్యోతి)**

మండల పరిధిలోని నల్లబండగూడెం గ్రామం సాయి మందిరంలో మంగల్ తండా గ్రామానికి చెందిన బానోతు ముని--నిర్మలా దంపతులు దేవాలయ చైర్మన్ నల్లపా నరసింహారావు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. అనంతరం దాతల సహకారంతో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ అన్నదాన కార్యక్రమానికి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా దేవాలయ చైర్మన్ నల్లపాటి నరసింహారావు మాట్లాడుతూ, సాయి మందిరంలో ప్రతి



గురువారం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. అన్నదాన కార్యక్రమానికి సహకరిస్తున్న దాతలకు ఆయన హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అర్చకులు సాయి శర్మతో పాటు ఇతరులు పాల్గొన్నారు

# రెండో రోజు నామినేషన్ల జోరు

## 48 వార్డులకు 176 నామినేషన్లు

**మిర్యాలగూడ, జనవరి 29,( ప్రజాజ్యోతి ):**

రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ ఎన్నికల్లో ప్రక్రియలో భాగంగా కొనసాగుతున్న నామినేషన్ల పర్వంలో మిర్యాలగూడ లో రెండో రోజు నామినేషన్లు జోరు అందుకున్నాయి. మొదటిరోజు మందకొ డిగా సాగిన నామినేషన్ల ప్రక్రియ లో కేవలం నాలుగు నామినేషన్లు మాత్రమే దాఖలు కాగా రెండవ రోజు భీష్మ ఏకాదశి పర్వదినం కావడంతో పోటీ చేసేందుకు వివిధ పార్టీల, స్వతంత్ర అభ్యర్థులు



గురువారం పెద్ద ఎత్తున నామినేషన్లు వేశారు. మిర్యాలగూడ మున్సిపాలిటీలో మొత్తం 48 వార్డులు ఉండగా, రెండో రోజు ఏకంగా 176 నామినేషన్లు దాఖలైనట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి మున్సిపల్ కమిషనర్ జి శ్రీనివాస్ తెలిపారు . వీటిలో కాంగ్రెస్ పార్టీ నుండి 79 మంది, బిఆర్ఎస్ పార్టీ నుండి 67, సిపిఎం నుండి 5గురు,బిజెపి నుండి 13 మంది, ఇండిపెండెంట్ అభ్యర్థులు 12 మందితో కలిపి మొత్తం 176 నామినేషన్లు వచ్చినట్లు కమిషనర్ శ్రీనివాస్ తెలిపారు. నామినేషన్లు వేయడానికి శనివారం ఒకరోజు మాత్రమే గడువు ఉండడంతో మూడవరోజు నామినేషన్లు ఎక్కువగా వచ్చే అవకాశం ఉన్నాయని తెలుస్తుంది. నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను మిర్యాలగూడ డి.ఎస్.పి కె.రాజశేఖర్ రాజు సందర్శించి నామినేషన్ల స్వీకరణ తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభ్యర్థులు ఎన్నికల నిబంధనలు పాటించాలని కోరారు. డి జె ల వినియోగం చేయకూడదన్నారు. బాణాసంచా కాల్చేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎన్నికల నియమావులని ఎవరైనా అతిక్రమించినట్లయితే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆయన వెంట సిఐలు నాగభూషణరావు, సోమ నరసయ్య, పి ఎన్ డి ప్రసాద్ తదితరులు ఉన్నారు.



# తెలంగాణ బాపు కెసిఆర్‌కు సిట్ నోటీసులు అందించడం హేయమైన చర్య

## మున్సిపల్ ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు డైవర్షన్ పాలిటిక్స్‌కు పాల్పడుతున్న కాంగ్రెస్

### – మాజీ ఎంపి బడుగుల




**మిర్యాలగూడ, జనవరి 29,( ప్రజాజ్యోతి ):**

ప్రాణాలు ఎదురొడ్డి తెలంగాణ సాధించిన తెలంగాణ బాపు కెసిఆర్ ను సిట్ నోటీసులు అందించి విచారణకు రమ్మనడం హేయమైన చర్య అని మాజీ ఎంపీ, మిర్యాలగూడ మున్సిపల్ ఎన్నికల ఇంచార్జ్ బడుగుల లింగయ్య యాదవ్ అన్నారు. గురువారం పట్టణంలోని స్థానిక బిఆర్ఎస్ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యేలు నల్లమోతు భాస్కరరావు, తిప్పన విజయసింహారెడ్డిలతో కలిసి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాయ మాటలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ సర్కార్ 2 ఏళ్ళు గడిచిన ఇచ్చిన హామీలను పూర్తిగా అమలు చేయడంలో విఫలమైందన్నారు. తమ చేతగానితనాన్ని కప్పు పుచ్చుకునేందుకు, జరగబోయే మున్సిపల్ ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు డైవర్షన్ పాలిటిక్స్ కు తెరలేపిందన్నారు. అభివృద్ధిపై ప్రశ్నిస్తున్న బిఆర్ఎస్ అధినాయకులపై కక్ష సాధింపు చర్యలో భాగంగా కేటీఆర్, హరీష్ రావు, కేసీఆర్ లను టార్గెట్ చేస్తూ విచారణ పేరిట వేధింపులకు గురి చేస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ కు చెందిన మంత్రులు, ఎమ్మెల్యేలు, గుంపులు కట్టి కుంభకోణాలతో దోచుకుంటున్నారని ఆరోపించారు. తిరిగి మున్సిపల్ ఎన్నికల్లో ఓటేస్తే కాంగ్రెస్ అవినీతికి లైసెన్స్ ఇచ్చినట్టేనని అన్నారు. మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు మాట్లాడుతూ కేసీఆర్ వల్లే రాష్ట్రంలో కాంగ్రెస్ నాయకులు పదవులు అనుభవిస్తున్నారని గుర్తు చేశారు. తెలంగాణ సాధించిన కెసిఆర్ లాంటి పెద్దమనిషిని సిట్ పేరిట వేధించటం కాంగ్రెస్ కు పద్ధతి కాదన్నారు. ఈ చర్యలను యావత్ తెలంగాణ ముక్తకంఠంతో ఖండిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు నల్లమోతు సిద్ధార్థ, దుర్గంపూడి నారాయణరెడ్డి, కుందూరు వీర కోటిరెడ్డి, నామిరెడ్డి కరుణాకర్ రెడ్డి, పాలుట్ల బాబయ్య, ఎడవెల్లి శ్రీనివాస్ రెడ్డి, అన్న భీమోజు నాగార్జున చారి, ఇలియాస్ ఖాన్ మగ్దూన్ పాషా, మజీద్, జొన్నలగడ్డ రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌కి ఓటు వేసి ఆగం కాకండి...!

**రెండేళ్లుగా పట్టణంలో అభివృద్ధి జరగలేదు**

**4 సీట్ల తో సిపిఎం తో పొత్తు ఖరారు**

**32 మందికి బి ఫాం లు అందజేశాం**

**– మాజీ ఎమ్మెల్యే భాస్కర్ రావు**

**మిర్యాలగూడ, జనవరి 29,( ప్రజాజ్యోతి ):**

కాంగ్రెస్ మాయమాటలు నమ్మి మున్సిపల్ ఎన్నికల్లో ఓటేసి ఆగం కావద్దని మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ నియోజకవర్గ ఇన్చార్జ్ నల్లమోతు భాస్కరరావు అన్నారు. గురువారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ మాయమాటలతో ప్రజలను మభ్యపెట్టి గద్దెనెక్కిన కాంగ్రెస్ ఎమ్మెల్యే పట్టణంలో చేసిన అభివృద్ధి ఏదీ లేదన్నారు. గతంలో తన హయాంలోనే కళాభారతి, కుల సంఘాలకు భవనాలు, సిసి రోడ్లు, డ్రైన్ల నిర్మాణం చేపట్టామన్నారు. గతంలో తాము నిధులు కేటాయించి మొదలుపెట్టిన పనులను తామే నిధులు కేటాయించినట్లుగా కాంగ్రెస్ వారు చూపిస్తున్నారని అన్నారు. రెండేళ్లుగా అభివృద్ధి కుంటుపడిందన్నారు. ఇప్పటికైనా ప్రజలు గమనించి రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో అన్ని వార్డుల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ ఎన్నికల్లో స్థానికంగా సిపిఎంతో పొత్తు ఖరారు అయిందన్నారు. 48 వార్డులకు గాను నాలుగు వార్డులు ఇచ్చేందుకు అంగీకారం కుదిరింది అన్నారు. ఇప్పటికే 32 వార్డులలో తమ పార్టీ అభ్యర్థులను ఎంపిక చేసి, బి ఫారాలను అందించడం జరిగిందన్నారు. మిగిలిన వార్డులలో సీట్ల సర్దుబాటు అనంతరం




మొత్తం 48 వార్డుల కు అభ్యర్థులను ప్రకటిస్తామన్నారు. మాజీ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్ మాట్లాడుతూ బిఆర్ఎస్ అభ్యర్థుల గెలుపు కోసం కార్యకర్తలు నాయకులు సమన్వయంతో పనిచేసి విజయం సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి, ఎడవెల్లి శ్రీనివాస్ రెడ్డి, అన్న భీమోజు నాగార్జున చారి, మగ్దూమ్ పాషా, ఇలియాస్ ఖాన్, మాజీద్, తదితరులు పాల్గొన్నారు.



# సంసద్ ఖేల్ మహోత్సవంలో కబడ్డీ పోటీలు



**భూదాన్ పోచంపల్లి, జనవరి 28 (ప్రజాజ్యోతి)**

ప్రధానమంత్రి సంసద్ ఖేల్ మహోత్సవం--2025--26లో భాగంగా జనవరి 27, 28 తేదీల్లో భువనగిరి నియోజకవర్గంలో కబడ్డీ పోటీలను నిర్వహించారు. పలు మండలాల నుంచి యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు మేకల రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు చిక్క కృష్ణ, మేకల చొక్కా రెడ్డి, ముద్దం హరీష్ యాదవ్, రాజు యాదవ్, ఉప్పునూతల శ్రీశైల యాదవ్, బద్దం వెంక రెడ్డి, ఉప్పునూతల నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# అకాల మరణ కుటుంబానికి బీఆర్ఎస్ ఆర్థిక సహాయం



**భూదాన్ పోచంపల్లి, జనవరి 29 (ప్రజాజ్యోతి)**

పట్టణ కేంద్రంలో ఇటీవల అకాల మరణం చెందిన పెద్దల బాబు కుటుంబానికి స్థానిక 4వ వార్డు మాజీ కౌన్సిలర్ పెద్దల చక్రపాణి ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా మున్సిపల్ బీఆర్ఎస్ పార్టీ మాజీ చైర్మన్ చిట్టిపోలు విజయలక్ష్మి శ్రీనివాస్, వైస్ చైర్మన్ బాత్క లింగస్వామి, 6వ వార్డు మాజీ కౌన్సిలర్ కర్నాటి రవీందర్, 7వ వార్డు మాజీ కౌన్సిలర్ గుండు మధు, 11వ వార్డు మాజీ కౌన్సిలర్ కుడికాల అఖిల బలరాం, పెద్దల చక్రపాణి సహకారంతో రూ.25,000 ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానికులు పాల్గొన్నారు.

## శివారెడ్డి గూడెం గ్రామంలో దాన్యం కొనుగోలు కేంద్రం పనులు ప్రారంభం

భూదాన్ పోచంపల్లి, జనవరి 29 (ప్రజాజ్యోతి)

మండలంలోని శివారెడ్డి గూడెం గ్రామంలో నూతన దాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు నేపథ్యంలో ప్రభుత్వ స్థలమైన తిరుమల ఏనె సమీపంలో భూమి చదును చేసే కార్యక్రమాన్ని సర్పంచ్ బొక్క మల్లారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉపసర్పంచ్ చిలుకల సంతోష్ యాదవ్, మాజీ సర్పంచ్ ఉప్పునూతల వెంకటేష్ యాదవ్, వార్డు సభ్యులు కందాడి విజయలక్ష్మి, విష్ణువర్ధన్ రెడ్డి, నారి పద్మ, చిలుకల గీత, శివ యాదవ్, గంగిరెడ్డి సందీప్ రెడ్డితో పాటు రైతు నాయకులు సరసాని వెంకట్ రెడ్డి, వారాల నవీన్ రెడ్డి, ఎరవోల రమేష్, బొక్క రామకృష్ణారెడ్డి, దొంతులమోని భగవాన్, మహేష పాల్గొన్నారు.



# నందికొండ ఎన్నికల బరిలో 33 మంది అభ్యర్థులు

రెండో రోజే 27 నామినేషన్లు దాఖలు

ప్రధాన పార్టీల మధ్య హోరాహోరీ పోరు

వివరాలు వెల్లడించిన మున్సిపల్ కమిషనర్ అశోక్ రెడ్డి




నాగార్జునసాగర్ జనవరి 29 ప్రజా జ్యోతి



నందికొండ మున్సిపాలిటీ ఎన్నికల పర్వం ఊపందుకుంది నామినేషన్ల స్వీకరణలో భాగంగా రెండవ రోజు అభ్యర్థులు భారీగా తరలివచ్చారు.గురువారం ఒక్కరోజే వివిధ పార్టీలకు చెందిన వారు,స్వతంత్రులు కలిపి మొత్తం 27 నామినేషన్లు దాఖలు చేసినట్లు మున్సిపల్ కమిషనర్ అశోక్ రెడ్డి అధికారికంగా ప్రకటించారు మొదటి రోజు వచ్చిన 6 నామినేషన్లతో కలిపి ఇప్పటి వరకు మొత్తం నామినేషన్ల సంఖ్య 33కు చేరింది,ఇందులో అధికార,ప్రతిపక్ష పార్టీల మధ్య గట్టి పోటీ కనిపిస్తోంది,అయితే కాంగ్రెస్ పార్టీ నుంచి 14 నామినేషన్లు బిఆర్ఎస్ 12 నామినేషన్లు,బిజెపి నుంచి 4 నామినేషన్లు,స్వతంత్ర అభ్యర్థులు ఇద్దరూ ఆమ్ ఆద్మీ పార్టీ నుంచి1 నామినేషన్ పత్రాలను సమర్పించారు,రెండో రోజు కావడంతో ప్రధాన పార్టీల అభ్యర్థులు తమ అనుచరులు,మద్దతుదారులతో భారీ ర్యాలీగా వచ్చి నామినేషన్లు వేశారు,దీంతో నందికొండ మున్సిపల్ కార్యాలయ ప్రాంగణం రాజకీయ కోలాహలంతో నిండిపోయి ంది ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు భారీ బందోబస్తు నిర్వహించారు,ఈ సందర్భంగా ఎన్నికల నిబంధనల ప్రకారం అభ్యర్థులు తమ నామినేషన్ పత్రాలను సమర్పించాలి గడువు ముగిసేలోపు ఆసక్తి గల వారు దరఖాస్తు చేసుకోవాలని కమిషనర్ సూచించారు.

# మున్సిపాలిటీలో బిజెపి అభ్యర్థుల గెలిపే లక్ష్యంగా పని చేయాలి

బిజెపితోనే గ్రామాలు అభివృద్ధి

భారీ ర్యాలీతో బిజెపి అభ్యర్థుల నామినేషన్లు దాఖలు

వేరు వేరు చోట్ల కౌన్సిలర్లుగా భార్యాభర్తలు రమణగోని దీపిక, శంకరయ్య నామినేషన్లు దాఖలు

బిజెపి జిల్లా నాయకులు రమణగోని శంకరయ్య

చౌటుప్పల్, జనవరి 29 ( ప్రజా జ్యోతి )

ప్రధాని మోడీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం అందించే నిధులతోనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని, ఈనెల 11వ తేదీన జరిగే మున్సిపాలిటీ ఎన్నికలలో మెజార్టీగా బిజెపి కౌన్సిలర్ లను గెలిపించి చౌటుప్పల్ మున్సిపాలిటీ పై కాషాయం జెండాను ఎగరవేయాలని బిజెపి జిల్లా నాయకులు, కౌన్సిలర్ అభ్యర్థి రమణగోని శంకరయ్య పిలుపునిచ్చారు. చౌటుప్పల్ మున్సిపాలిటీలో ఉన్న 20 వార్డులలో రెండో రోజు గురువారం నామినేషన్ల దాఖలుకు ముందుగా బిజెపి అభ్యర్థులు, నాయకులు, మహిళలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శంకరయ్య మాట్లాడుతూ పార్టీ శ్రేణులు ఇతర పార్టీల ఒత్తిడిలకు, ప్రలోభాలకు గురికాకుండా ఐక్యంగా ఉండి పార్టీ అభ్యర్థుల విజయమే లక్ష్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ రోజు 10 వార్డులకు 10 మంది అభ్యర్థులు తమ తమ నామినేషన్లను దాఖలు చేశారు. అందులో రెండవ వార్డు అభ్యర్థిగా పోలేపల్లి లక్ష్మీ ముత్తయ్య, మూడో వార్డు అభ్యర్థిగా రమణగోని దీపిక శంకరయ్య, నాలుగో వార్డు అభ్యర్థిగా ఊదరి శంకర్, ఆరో వార్డు అభ్యర్థిగా ఆలే శ్రీలత చిరంజీవి, పదో వార్డ్ అభ్యర్థిగా మసనం సంగీత శ్రీనివాస్, 11వ వార్డు అభ్యర్థిగా పోలోజు శ్రీధర్ బాబు, 12వ వార్డు అభ్యర్థిగా గుండ్ల శివ, 14వ వార్డు అభ్యర్థిగా మార్గం పూజ శివ, 18 వ వార్డు అభ్యర్థిగా బుడ్డ సురేష్, 19వ వార్డు అభ్యర్థిగా రమణగోని శంకరయ్య లు సుమారు 500 మంది కార్యకర్తలు, మహిళలతో కలిసి మూడో వార్డులోని ఆంజనేయ స్వామి దేవాలయంలో పూజలు చేసి అక్కడ నుండి పెద్ద ఎత్తున ర్యాలీగా బయలుదేరి చౌటుప్పల్ పట్టణంలోని రామాలయంలో శ్రీరాముడు ఆశీస్సులు తీసుకొని పట్టణంలోని నామినేషన్ కేంద్రానికి భారీ ర్యాలీగా వెళ్లి తమ తమ నామినేషన్ లను దాఖలు చేశారు. కాగా రెండవ వార్డుకు, 19 వ వార్డుకు నామినేషన్లు దాఖలు చేసిన రమణగోని దీపిక, రమణగోని శంకరయ్య లు భార్యాభర్తలు కావడం విశేషం, వీరిద్దరు కూడా లింగోజిగూడెం గ్రామ సర్పంచులు గా పనిచేసిన వారే, గత మున్సిపాలిటీ ఎన్నికల్లో వీరిద్దరూ పోటీ చేసినప్పటికీ కొద్ది తేడాతో ఓటమి చవిచూశారు, ఈసారి ఎలాగైనా తాము గెలవడమే కాకుండా మెజార్టీ కౌన్సిలర్లను గెలిపించుకొని మున్సిపల్ పీఠాన్ని దక్కించుకోవాలని పట్టుదలతో పని చేస్తున్నారు. ఈసారి చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ స్థానం జనరల్ మహిళకు కేటాయించిన విషయం తెలిసిందే. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ





అధ్యక్షురాలు కడారి కల్పన ఐలయ్య యాదవ్, రమణగోని దీపిక శంకరయ్య, ముత్యాల భూపాల్ రెడ్డి, గుజ్జుల సురేందర్ రెడ్డి, పోలోజు శ్రీధర్ బాబు, గుజ్జుల సురేందర్ రెడ్డి, ఉడుగు వెంకటేశం గౌడ్, దాసోజు బిక్షమాచారి, తడక సురేఖ, గోశిక నీరజ, వనం ధనంజయ, కడారి ఐలయ్య, ఎడ్ల మహేశ్వర్ రెడ్డి, పుర ప్రముఖులు, నాయకులు, కార్యకర్తలు, పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీకి బిగ్ షాక్

చండూరు జనవరి 29(ప్రజా జ్యోతి)

నల్గొండ జిల్లా చండూరు మున్సిపల్ కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి చేరిన సన్ షైన్ విద్యాసంస్థల చైర్మన్ బిఆర్ఎస్ పార్టీ మాజీ కౌన్సిలర్ కోడి వెంకన్న, డిసిసిబి మాజీ డైరెక్టర్ కోడి సుష్మ వెంకన్న. గురువారం కోడి వెంకన్న సుష్మ దంపతులకు కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి. ఎమ్మెల్యే చతురతతో ఒక్కటైన కోడి బ్రదర్స్ వీరితోపాటు బిఆర్ఎస్ పార్టీకి చెందిన కార్యకర్తలు ఎమ్మెల్యే సమక్షంలో భారీగా చేరడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ కుంభ శ్రీనివాస్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు కోరిమి ఓంకారం,చండూరు మాజీ సర్పంచ్ కోడి గిరి బాబు,గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు,అనంత చంద్రశేఖర్ గౌడ్, దోటి వెంకటేష్ యాదవ్, కలిమికొండ జనార్ధన్, రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.



# చౌటుప్పల్‌లో నామినేషన్ల ప్రక్రియను పరిశీలించిన కలెక్టర్ హనుమంతరావు

- ప్రతి నామినేషన్ పత్రాన్ని నిశితంగా పరిశీలించాలని ఆదేశం

చౌటుప్పల్, జనవరి 29 (ప్రజా జ్యోతి):

యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ పురపాలక సంఘం కార్యాలయంలో కొనసాగుతున్న మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియను జిల్లా కలెక్టర్ హనుమంతరావు గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానిక ఆర్డీవో వెల్మ శేఖర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ గుత్తా వెంకటరామిరెడ్డితో కలిసి నామినేషన్ల స్వీకరణ విధానాన్ని స్వయంగా పరిశీలించారు. నామినేషన్ కేంద్రంలో ఏర్పాటు చేసిన హెల్ప్‌డెస్క్, కంట్రోల్ రూమ్ పనితీరును కలెక్టర్ పరిశీలించి, అవి సమర్థవంతంగా పనిచేస్తున్నాయా లేదా అనే అంశంపై రిటర్నింగ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల నియమావళి ప్రకారం నామినేషన్ల స్వీకరణ జరుగుతోందా అనే విషయంపై అధికారులతో చర్చించారు. ప్రతి నామినేషన్ పత్రాన్ని నిశితంగా పరిశీలించాలని సిబ్బందికి స్పష్టంగా సూచించారు. నామినేషన్ ప్రక్రియను పూర్తిగా ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ ఆర్డీవో వెల్మ శేఖర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ గుత్తా వెంకటరామిరెడ్డి, మేనేజర్ శ్రీధర్ రెడ్డి, రెవెన్యూ అధికారి అంజయ్య, ఎన్నికల రిటర్నింగ్ అధికారులు, ఇతర మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



# హాలియా మున్సిపాలిటీలో 40 నామినేషన్లు దాఖలు

**హాలియా,జనవరి29(ప్రజా జ్యోతి)**

రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ ఎన్నికల్లో నామినేషన్ల పర్వం జోరందుకుంది.మొదటిరోజు ఒక్క నామినేషన్ దాఖలు కాలేదు. గురువారం భీష్మ ఏకాదశి కావడంతో హాలియా మున్సిపాలిటీలో నామినేషన్ల పర్వం జోరందుకుంది.12 వార్డులకు గాను 40 మంది నామినేషన్లు దాఖలైనట్లు ఎన్నికల అధికారి ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.అధికార కాంగ్రెస్ పార్టీ నుండి 19 మంది బీఆర్ఎస్ 13 మంది బీజెపి నుండి 2 బీఎస్పీ నుండి 1 స్వతంత్ర అభ్యర్థులు 5 గురు నామినేషన్లను దాఖలు చేశారు.నామినేషన్ల స్వీకరణ కేంద్రాన్ని అడిషనల్ కలెక్టర్ నారాయణ అమిత్ సందర్శించి నామినేషన్ల స్వీకరణ తీరును పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభ్యర్థులు ఎన్నికల నిబంధనలను పాటించాలని కోరారు.ఎన్నికల నియమావళిని అతిక్రమించినట్లయితే చర్యలు తప్పవని హెచ్చరించారు.



కార్యక్రమంలో ఆయన వెంట తాహాసిల్దార్ రఘు,మున్సిపల్ కమిషనర్ ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి, ఎన్నికల అధికారులు పాల్గొన్నారు.

# చౌటుప్పల్ లో రెండో రోజు 59 నామినేషన్లు దాఖలు

**చౌటుప్పల్, జనవరి 29 ( ప్రజా జ్యోతి )**

యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మున్సిపాలిటీలో నామినేషన్ల ప్రక్రియలో భాగంగా రెండవ రోజు గురువారం 20 వార్డులకు గాను కాంగ్రెస్ పార్టీ నుంచి 15 మంది, బీఆర్ఎస్ నుంచి 16 మంది, బీజేపీ నుంచి 15 మంది, సిపిఐ నుంచి 5 మంది, సిపిఎం నుంచి ఇద్దరు, టిఆర్పీ నుంచి ఇద్దరు, ఇండిపెండెంట్ గా 4 గురు అభ్యర్థులు వివిధ వార్డులకు తమ తమ నామినేషన్లను దాతలు చేసినట్లుగా ఎన్నికల ప్రత్యేక అధికారి ఆర్డిఓ వెలమ శేఖర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ గుత్తా వెంకట్రామిరెడ్డి, మండల తహసీల్దార్ బి వీరాబాయి లు తెలిపారు. నామినేషన్లు దాఖలు చేసిన మొత్తం 59 మందిలో 1వ వార్డుకు 3, 2వ వార్డుకు 6, 3వ వార్డుకు 2, 4వ వార్డుకు 4, 5వ వార్డుకు 5, 6వ వార్డుకు 3, 7వ వార్డుకు 4, 8వ వార్డుకు 2, 9వ




వార్డుకు 3, 10వ వార్డుకు 5, 11వ వార్డుకు 2, 12వ వార్డుకు 2, 13 వ వార్డుకు 2, 14 వ వార్డుకు 2, 15 వ వార్డుకు 1, 16 వ వార్డుకు 3, 17వ వార్డుకు రాలేదు, 18వ వార్డుకు 5, 19 వ వార్డుకు 3, 20 వ వార్డుకు 2, మొత్తం కలిపి 59 నామినేషన్లు స్వీకరించినట్లుగా అధికారులు తెలిపారు. కాగా 14వ వార్డుకు బీఆర్ఎస్ నుంచి కౌన్సిలర్ అభ్యర్థిగా చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి భార్య చింతల విజయలక్ష్మి తమ నామినేషన్ దాఖలు చేసి ఎన్నికల ప్రచారం ప్రారంభించారు.

# జిల్లాలో పోలింగ్ సిబ్బంది మొదటి రాండమైజేషన్ ప్రక్రియ పూర్తి .. జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్

**నల్గొండ జనవరి 29 (ప్రజా జ్యోతి ప్రతినిధి )**

మున్సిపల్ ఎన్నికలలో భాగంగా జిల్లాలో పోలింగ్ సిబ్బంది మొదటి రాండమైజేషన్ ప్రక్రియను సవ్యంగా నిర్వహించినట్లు జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ తెలిపారు.గురువారం తన చాంబర్లో మొదటి రాండమైజేషన్ ప్రక్రియను జిల్లా అధికారులతో నిర్వహించిన ఈ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా ఉన్న 6 మున్సిపాలిటీలకు 1 కార్పొరేషన్ కు అవసరమైన పోలింగ్ సిబ్బందిని కంప్యూటర్ ఆధారిత విధానంలో రాండమైజేషన్ ద్వారా ఎంపిక చేశారు. ప్రతి పోలింగ్ స్టేషన్‌కు ఒక ప్రిసైడింగ్ ఆఫీసర్ పి ఓ, ఒక అసిస్టెంట్ ప్రిసైడింగ్ ఆఫీసర్ ఎ పి ఓ, ఒక ఆఫీసర్ పోలింగ్ ఆఫీసర్ ఓ పి ఓ చొప్పున సిబ్బందిని కేటాయించేలా మొదటి రాండమైజేషన్ చేపట్టారు. జిల్లా మొత్తం 162 వార్డులకు గాను 475 పోలింగ్ స్టేషన్లకు అవసరమైన సిబ్బంది ఎంపిక పూర్తయినట్లు తెలిపారు. 20 శాతం రిజర్వ్ సిబ్బందిని కూడా రాండమైజేషన్‌లో పొందుపరిచినట్లు చెప్పారు. ఈ విధానం పూర్తిగా పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించడం జరిగిందని, ఎన్నికల నిర్వహణలో ఎలాంటి లోపాలకు ఆస్కారం లేకుండా అన్ని జాగ్రత్తలు తీసుకున్నామని తెలిపారు. రానున్న రోజుల్లో రెండో దశ రాండమైజేషన్ నిర్వహించి, తుది స్థాయిలో పోలింగ్ సిబ్బందిని పోలింగ్ స్టేషన్లకు కేటాయించనున్నట్లు వెల్లడించారు. మున్సిపల్ ఎన్నికలను శాంతియుతంగా, స్వేచ్ఛాయుతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు వేగవంతంగా కొనసాగుతున్నాయని తెలిపారు. ఈ ర్యాండమైజేషన్ కార్యక్రమానికి రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇన్చార్జి అదనపు కలెక్టర్ వై .అశోక్ రెడ్డి ,జిల్లా విద్యాశాఖ అధికారి బిక్షపతి, ఈడీఎం దుర్గారావు హాజరయ్యారు.



# ఫోన్ ట్యాపింగ్ కేసు పేరుతో రాజకీయ నాటకాలు

**మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ యాకుబ్ రెడ్డి**

**మోత్కూర్ జనవరి 29 (ప్రజాజ్యోతి)**



యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు (కేసీఆర్)కు ఫోన్ ట్యాపింగ్ కేసులో నోటీసులు జారీ చేయడం పూర్తిగా రాజకీయ నాటకమేనని మోత్కూర్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కొణతం యాకుబ్ రెడ్డి విమర్శించారు. గురువారం మోత్కూర్‌లో మీడియాతో మాట్లాడిన ఆయన, ఎన్నికలు సమీపిస్తున్న ప్రతీసారి బీఆర్ఎస్ పార్టీని, ముఖ్యంగా కేసీఆర్‌ను బదనాం చేయడానికి ప్రభుత్వం కావాలనే కొత్త కథలు సృష్టిస్తోందని ఆరోపించారు. ఒకసారి కాళేశ్వరం ప్రాజెక్టు కూలిపోయిందని, మరోసారి ఎంపీ ఎన్నికల్లో కేటీఆర్ కార్ రేసింగ్ పేరుతో అవినీతి చేశారని, ఇప్పుడు ఫోన్ ట్యాపింగ్ పేరుతో మరో కొత్త నాటకాన్ని తెరపైకి తెచ్చిందని అన్నారు. గత రెండు సంవత్సరాలుగా అధికారంలో ఉన్న ప్రభుత్వం నిజంగా అవినీతి జరిగిందని భావిస్తే ఇప్పటివరకు ఎందుకు చర్యలు తీసుకోలేదని యాకుబ్ రెడ్డి ప్రశ్నించారు. అవినీతి జరిగితే అప్పుడే అరెస్టులు చేయకుండా, ఇప్పుడు ఎన్నికలు దగ్గరపడుతున్న సమయంలోనే గుర్తుకు రావడం వెనుక రాజకీయ ఉద్దేశాలే ఉన్నాయని విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, వాటిపై సమాధానం చెప్పలేక ఇలాంటి రాజకీయ డ్రామాలు ఆడుతోందని ఆయన ఆరోపించారు. ప్రజల దృష్టిని అసలు సమస్యల నుంచి మళ్లించేందుకే ఈ కుట్రలని, ప్రజలు అన్నింటినీ గమనిస్తున్నారని యాకుబ్ రెడ్డి స్పష్టం చేశారు.

# 31వ వార్డు నుండి నామినేషన్ దాఖలు చేసిన ఫర్వీన్ ఉన్నిసా

**ఒక్కసారి అవకాశం ఇవ్వండి వార్డు అభివృద్ధి లో**

**నన్ను భాగ స్వామ్యం కానియండి**

**కౌన్సిలర్ అభ్యర్థిని ఫర్వీన్ ఉన్నిసా**

**భువనగిరి, జనవరి 29**

(ప్రజాజ్యోతి)భువనగిరి మున్సిపాలిటీ 31వ వార్డు,నుండి ఇండిపెండెంట్ అభ్యర్థినిగా నామినేషన్ దాఖలు చేసిన ఫర్వీన్ ఉన్నిసా ఇస్తియాక్ అహ్మద్,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 31వ వార్డులో గడప,గడప పరిచయం ఉన్న అభ్యర్థిని వార్డులో ఎవ్వరికి ఆపద జరిగిన ముందు వరుసలో,ఉంటాను..గడప గడప కు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడం లో కృషి చేసాను..వార్డు అభివృద్ధి లో నన్ను భాగ స్వామ్యం చేయండి.అభివృద్ధి ఏంటో చేసి చూపిస్తానని అన్నారు.అదే విధంగా నేను పీజీ చదువు కున్నాను లోక జ్ఞానం తెలిసిన అభ్యర్థిని,వార్డు లో ఉన్న పెద్ద మనుషులు అక్క చెల్లెల్లు చదువుకున్న యువత అలోచించి విద్యవంతురా లైన నాకు ఒక్కసారి అవకాశం ఇచ్చి కౌన్సిలర్ భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు..



# మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి

## మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ సవ్యంగా కొనసాగుతుంది

## జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి బి. చంద్రశేఖర్





**నల్గొండ జనవరి 29 (ప్రజా జ్యోతి ప్రతినిది)**

నల్గొండ జిల్లాలో మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేశామని, మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ సవ్యంగా కొనసాగుతున్నట్లు జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి బి. చంద్రశేఖర్ మున్సిపల్ ఎన్నికల పరిశీలకులకు వివరించారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో రాష్ట్ర ఎన్నికల సంఘం సాధారణ




పరిశీలకులుగా రాష్ట్ర స్టేట్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషన్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ డైరెక్టర్ జి. రమేష్ ను నియమించింది. అలాగే యాదాద్రి భువనగిరి జిల్లా ఆడిట్ ఆఫీసర్ గా పనిచేస్తున్న ఎస్. వెంకట్ ఆడిత్యను మున్సిపల్ ఎన్నికల వ్యయ పరిశీలకలుగా నియమించింది. ఈ మేరకు సాధారణ పరిశీలకులు రమేష్ ,వ్యయ పరిశీలకులు వెంకటాదిత్యాలు గురువారం జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ ను జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో కలిసిన సందర్భంగా జిల్లా కలెక్టర్ వారికి పూల మొక్క అందజేసి స్వాగతం పలికారు.

అనంతరం జిల్లాలో మున్సిపల్ ఎన్నికలకు చేసిన ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ పరిశీలకులు వివరించారు. ఎన్నికలు సక్రమంగా నిర్వహించేందుకు వివిధ నోడల్ టీం లను నియమించడమే కాకుండా,వారితో సమావేశం నిర్వహించడం జరిగిందని, అదేవిధంగా శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేశామని ,ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసిన వెంటనే ఎన్నికల ప్రవర్తనా నియమావళిని తప్పకుండా అమలు చేస్తున్నామని, అంతేకాక ఎన్నికలకు సంబంధించిన నామినేషన్ల స్వీకరణ, పోలింగ్ ,కౌంటింగ్ , పోలింగ్ కేంద్రాలలో వసతుల వంటి అన్ని ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. అనంతరం సాధారణ పరిశీలకులు జి. రమేష్ నల్గొండ మున్సిపాలిటీ తో పాటు, చండూరు, చిట్యాల లో ఏర్పాటుచేసిన నామినేషన్ కేంద్రాలలో నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను పరిశీలించారు.రెవెన్యూ అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, మున్సిపల్ ఎన్నికల పరిశీలకుల నోడల్ ఆఫీసర్, జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి అక్బర్ అలీ, తదితరులు ఉన్నారు.

# ఘనంగా మద్విరాట్ వీరబ్రహ్మేంద్రస్వామి కళ్యాణ మహోత్సవం





**హాలియా,జనవరి29(ప్రజా జ్యోతి)**

శ్రీమద్విరాట్ పోతులూరి శివ వీరబ్రహ్మేంద్రస్వామి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది.హాలియా పట్టణంలోని శ్రీమద్విరాట్ పోతులూరి శివ వీరబ్రహ్మేంద్రస్వామి 21వ కళ్యాణ మహోత్సవం వేద బ్రాహ్మణులు కనుల పండువగా నిర్వహించారు. కళ్యాణ మహోత్సవానికి పట్టణ ప్రజలు అధిక సంఖ్యలో హాజరై కళ్యాణ మహోత్సవాన్ని తిలకించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం కళ్యాణ మహోత్సవానికి విచ్చేసిన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.కార్యక్రమంలో సీనియర్ నాయకులు మలిగిరెడ్డి లింగారెడ్డి,దేవాలయ అధ్యక్షుడు చెన్నోజు మోహనా చారి, కార్పెంటర్ యూనియన్ అధ్యక్షుడు కాతోజు ఎల్లయ్య చారి, గోల్డ్ షాప్ యూనియన్ అధ్యక్షుడు కటకం మురళి చారి,దేవాలయ అర్చకులు పురోహితులు గొట్టిముక్కల నరసింహచార్యులు, కమిటీ సభ్యులు నారోజు సత్తయ్య,కటకం శంబయ చారి, మేలోజు శ్రీనివాస్ చారి,పొనగంటి సాగరాచారి,చేపూరి కొండల్ చారి, మేలోజు సత్యనారాయణ చారి, ఓరువాల నాగాచారి,బొడ్డుపల్లి బ్రహ్మాచారి,బొడ్డుపల్లి వెంకటాచారి, కొత్తొజు కృష్ణమాచారి,బొడ్డుపల్లి శంకరాచారి,నారాయణ చారి, వెంకటాచారి,రవి చారి,వంగాల శివకుమార్ చారి,నరేంద్ర చారి తదితరులు పాల్గొన్నారు.

# 11వ వార్డు అభివృద్ధే లక్ష్యం : కోసూరి సుమలత బద్రి గౌడ్

## కోదాడ మున్సిపల్ ఎన్నికల్లో కౌన్సిలర్‌గా నామినేషన్ దాఖలు

**కోదాడ టౌన్, జనవరి 29 ( ప్రజా జ్యోతి):**

కోదాడ మున్సిపల్ ఎన్నికల్లో మున్సిపల్ పరిధిలోని 11వ వార్డుకు కాంగ్రెస్ పార్టీ తరపున కౌన్సిలర్ అభ్యర్థిగా కోసూరి సుమలత బద్రి గౌడ్ గురువారం నామినేషన్ దాఖలు చేశారు. మున్సిపల్ కార్యాలయంలో అభిమానులు, పార్టీ కార్యకర్తల నడుమ ఆమె నామినేషన్ పత్రాలు సమర్పించారు.ఈ సందర్భంగా కోసూరి సుమలత మాట్లాడుతూ..11వ వార్డు అభివృద్ధి, ప్రజలకు సేవ చేయాలనే లక్ష్యంతో ఎన్నికల్లో ప్రజల ముందుకు వస్తున్నానని తెలిపారు. తనపై నమ్మకం ఉంచి, పెద్ద మనసుతో ఆశీర్వదించి అమూల్యమైన ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు.11వ వార్డులో నెలకొన్న మౌలిక సదుపాయాల సమస్యలపై ప్రత్యేక దృష్టి సారిస్తానని ఆమె హామీ ఇచ్చారు. ముఖ్యంగావిద్యుత్ వీధిదీపాల ఏర్పాటుమంచినీటి సరఫరా మెరుగుదలడ్రైనేజీ వ్యవస్థ పునరుద్ధరణసీసీ రోడ్ల నిర్మాణం వార్డు పరిశుభ్రత సమస్యల పరిష్కారంవంటి అంశాలను అధికారుల సహాయ సహకారాలతో దశలవారీగా పరిష్కరించేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు.ఈ నామినేషన్ కార్యక్రమంలో 11వ వార్డు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆమెకు మద్దతు తెలిపారు.



# తొలిరోజు చండూరు మున్సిపల్ లో 4 నామినేషన్లు

**చండూరు జనవరి 28(ప్రజా జ్యోతి)**

మున్సిపల్ ఎన్నికల తొలిరోజు నామినేషన్ల ప్రక్రియ మందకోడిగా ప్రారంభమైంది. మున్సిపాలిటీలో మొత్తం 4 నామినేషన్లు దాఖలైనట్లు రిటర్నింగ్ అధికారులు తెలిపారు.1వ వార్డులో ఒకటి, 2వ వార్డులో ఒకటి,4వ వార్డులో రెండు సెట్ల పత్రాలను సమర్పించారు. ప్రధాన పార్టీల అభ్యర్థుల ఎంపిక ప్రక్రియ కొనసాగుతుండటంతో మొదటిరోజు నామినేషన్లకు ఎవరు ఆసక్తి చూపలేదు.



# పోగొట్టుకున్న 32 మొబైల్ ఫోన్ లు అప్పగింత

### ఆరు లక్షల ఇరువగల మొబైల్ ఫోన్లు రికవరీ

### నల్గొండ డీఎస్పి శివరాం రెడ్డి





**నల్గొండ టౌన్ జనవరి 29 (ప్రజా జ్యోతి)**

నల్లగొండ టూ టౌన్ పోలీసులు సాంకేతికత తో రూ.6 లక్షల విలువైన 32 సెల్ ఫోన్లను రికవరీ చేసారు. డి ఎస్పీ శివరాం రెడ్డి ఆదేశాల మేరకు సి ఈ ఐ ఆర్ పోర్టల్ ద్వారా గాలించి వీటిని స్వాధీనం చేసుకున్నారు. రైల్వే స్టేషన్, బస్ స్టాండ్ వంటి ప్రాంతాల్లో ఫోన్లు పోగొట్టుకున్న బాధితులకు సి ఐ రాఘవులు వాటిని అందజేశారు. తమ ఫోన్లు తిరిగి రావడం తో బాధితులు పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా డిఎస్పి శివరాం రెడ్డి నల్గొండ టు టౌన్ ఎస్సై సైదులు, ఏఎస్ఐ ఉమా హెడ్ కానిస్టేబుల్ రాజు ,బాలకోటి, శంకర్ మరియు సిబ్బందిని డిఎస్పి అభినందించారు.

# గ్రామీణ క్రీడలను ప్రోత్సహించేందుకే సీఎం కప్: తీగల గిరిధర్ రెడ్డి

**నూతనకల్.జనవరి 29(ప్రజాజ్యోతి):**

గ్రామీణ ప్రాంతాలలోని క్రీడాకారులను ప్రోత్సహించేందుకు నిర్వహించే సీఎం కప్ క్రీడలను సద్వినియోగం చేసుకోవాలని తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్న పాఠశాలలో సీఎం కప్ క్రీడలను ప్రారంభించి మాట్లాడారు. క్రీడలు స్నేహ భావాన్ని పెంపొందిస్తాయని అన్నారు. క్రీడాకారులు మండల స్థాయిలో జరిగే పోటీలలో ప్రతిభ కనబరిచి జిల్లా రాష్ట్రస్థాయిలో రాణించాలన్నారు. ఈ క్రీడల్లో గెలుపొందిన క్రీడాకారులకు మండల స్థాయి నాయకులు బహుమతులు అందజేశారు ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీనివాసరావు ఎంపీడీవో సునీత నాగం సుధాకర్ రెడ్డి నాగం జయసుధ సర్పంచులు మహేశ్వరం మల్లికార్జున్ గుగులోతు కృష్ణ నాయక్ జటంగి సరితక్రిష్ణ జటంగి నాగలక్ష్మిగణేష్ పాండవుల లింగన్న ఎంపీవో శశికళ మండల విద్యాధికారి రాములు నాయక్ వ్యాయామ ఉపాధ్యాయులు విద్యార్థులు ఉన్నారు.



# నందికొండలో మున్సిపల్ ఎన్నికల ఏర్పాట్ల పరిశీలన

### పకడ్బందీ ఏర్పాట్లతో పారదర్శక పోలింగ్

### నామినేషన్ల కేంద్రాలు,పోలింగ్ బూత్‌లు, కౌంటింగ్ ప్రక్రియను

### ఆకస్మికంగా తనిఖీ చేసిన సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ

**నాగార్జునసాగర్ జనవరి 29 ప్రజా జ్యోతి**

నాగార్జునసాగర్ నందికొండ మున్సిపల్ ఎన్నికల ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించేందుకు యంత్రాంగం సిద్ధమైంది, రెండవ రోజు నామినేషన్ ప్రక్రియలో భాగంగా గురువారం మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నందికొండ మున్సిపాలిటీలో పర్యటించి,ఎన్నికల కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు,ముందుగా నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను సందర్శించారు అభ్యర్థుల నుంచి నామినేషన్లు స్వీకరించే సమయంలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని అధికారులను ఆదేశించారు,అనంతరం స్థానిక జూనియర్ కాలేజీలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు,ఓటర్లకు కనీస సదుపాయాలు మంచినీరు,కల్పించాలని సూచించారు,సమస్యాత్మక కేంద్రాల వద్ద గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశించారు,కౌంటింగ్ ప్రక్రియ కోసం జూనియర్ కాలేజీలో చేస్తున్న ఏర్పాట్లను పరిశీలించి,భద్రతా ప్రమాణాలపై సంతృప్తి వ్యక్తం చేశారు,ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల నియమావళిని ప్రతి ఒక్కరూ పాటించాలని సూచించారు, కౌంటింగ్ ప్రక్రియ పారదర్శకతతో కూడి ఉండాలని,ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సిబ్బందిని అప్రమత్తం చేశారు ఎన్నికల విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.ఈ తనిఖీ కార్యక్రమంలో రెవెన్యూ ఆర్ఐ దండ శ్రీనివాస్ రెడ్డి,పట్టణ ఎస్సై ముత్తయ్య మున్సిపల్ అధికారులు,ఎన్నికల విభాగం సిబ్బంది అధికారులు పాల్గొన్నారు.










## ఉత్తమ అవార్డు అందుకున్న శైలజ

### సన్మానించిన మండల నాయకులు

**నూతనకల్, జనవరి 29 (ప్రజాజ్యోతి):**

మండల కేంద్రంలోని సర్వేయర్ గా విధులు నిర్వహిస్తున్న శైలజ ఇటీవల కలెక్టర్ ద్వారా ఉత్తమ అవార్డు పొందడంతో గురువారం మండల కేంద్రంలో తాసిల్దార్ కార్యాలయంలో మండల నాయకులు



ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ శ్రీనివాసరావు కాంగ్రెస్ నేతలు పార్టీ మండల అధ్యక్షుడు నాగం సుధాకర్ రెడ్డి సర్పంచులు గుగులో కృష్ణా నాయక్ లింగయ్య రవి రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

## నేటితో ముగియనున్న మున్సిపల్ నామినేషన్ల పర్వం

### అభ్యర్థులు తమ నామినేషన్ కు నేటితో గడువు ముగియనుంది

### మున్సిపల్ కమిషనర్ అశోక్ రెడ్డి వెల్లడి

నాగార్జున సాగర్ జనవరి 29 ప్రజా జ్యోతి



నందికొండ మున్సిపాలిటీ ఎన్నికల నగారా మోగడంతో రెండు రోజులుగా సాగుతున్న నామినేషన్ల ప్రక్రియ నేటితో ముగియనుంది, మున్సిపాలిటీలోని వివిధ వార్డులకు సంబంధించి కౌన్సిలర్ పదవులకు పోటీ పడే అభ్యర్థులు తమ నామినేషన్ పత్రాలను సమర్పించడానికి శుక్రవారం సాయంత్రం వరకు ఆఖరి గడువు అని మున్సిపల్ కమిషనర్ అశోక్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.ఆయన తెలిపిన వివరాల ప్రకారం ఎన్నికల కమిషన్ ఆదేశాల ప్రకారం నామినేషన్ల ప్రక్రియను అత్యంత పారదర్శకగా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు, నామినేషన్ దాఖలు చేసే అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేసినట్లు ఆయన వివరించారు,ఎన్నికల నిర్వహణలో ప్రజలు,రాజకీయ పార్టీలు సహకరించాలని ఆయన కోరారు.

# ఏడవ వార్డు కాంగ్రెస్ అభ్యర్థిగా చింతల చంద్రారెడ్డి




హాలియా,జనవరి29(ప్రజా జ్యోతి)

హాలియా మున్సిపాలిటీ ఏడవ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా చింతల చంద్రారెడ్డి గురువారం నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జరగబోయే మున్సిపల్ ఎన్నికల్లో వార్డు ప్రజలు తమకు అండగా ఉండి గెలిపించాలని అభ్యర్థించారు. నేటితో నామినేషన్ల ప్రక్రియ ముగియనుండడంతో అభ్యర్థులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. అయితే ప్రధాన పార్టీలు పూర్తిస్థాయి అభ్యర్థుల జాబితాను ఇంకా వెల్లడించక పోవడంతో ఆశావాహుల్లో ఉత్కంఠ కొనసాగుతుంది. కార్యక్రమంలో ఆర్వో దాస వెంకన్న కోడుమూరు వెంకటరామిరెడ్డి, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# యాదాద్రి ఆలయంలో బంగారం, వెండి, డాలర్లు మాయం

భువనగిరి:

యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహా స్వామి ఆలయంలో బంగారు, వెండి, డాలర్లు మాయమయ్యాయి. భక్తులకు విక్రయించేందుకు సిద్ధంగా ఉన్న బంగారు, వెండి డాలర్లు పెద్ద సంఖ్యలో గల్లంతు కావడంతో సంచలనం సృష్టిస్తోంది. ఆడిట్ అధికారులు ఆలయ రికార్డులను తనిఖీ చేస్తుండగా ఈ వ్యవహారం వెలుగులోకి వచ్చింది. స్టాక్ రిజిస్టర్ లో నమోదు చేసి లెక్కలకు, నిల్వ ఉన్న నాణేలకు సరిపోవడం లేదు. నిల్వ ఉంచిన డాలర్ల లెక్కల్లో భారీ తేడాలు ఉన్నాయని అధికారులు గుర్తించారు. స్వామివారి ప్రతిమతో పాటు డాలర్ల విలువ కలిపి పది లక్షల రూపాయల వరకు ఉంటుందని చెప్పారు. ఈ ఘటనపై ఆలయ ఉన్నతాధికారులు సీరియస్‌గా ఉన్నారు. సిబ్బంది చేతివాటంతోనే ఇది జరగడంతో విచారణకు ఆదేశించారు. లోతైన విచారణ జరపడంతో పాటు బాధ్యులపై చర్యలు తీసుకోవాలని భక్తులు డిమాండ్ చేస్తున్నారు.

# హెచ్-1బీ వీసాల దుర్వినియోగం

## విచారణకు దిగిన టెక్సాస్

న్యూయార్క్,

హెచ్-1బీ వీసాల దుర్వినియోగం ఆరోపణలపై టెక్సాస్ చర్యలు చేపట్టింది. స్థానికంగా ఉన్న కొన్ని సంస్థలను లక్ష్యంగా చేసుకొని దర్యాప్తు మొదలుపెట్టింది. ఈ మేరకు టెక్సాస్ ఆఫీస్ ఆఫ్ అటార్నీ జనరల్ తాజాగా ఓ ప్రకటనను విడుదల చేసింది. ఉత్తర టెక్సాస్‌కు చెందిన మూడు సంస్థలకు సివిల్ ఇన్వెస్టిగేషన్ డిమాండ్స్ జారీ చేసినట్లు అటార్నీ జనరల్ కెన్ పాక్స్టన్ ఆ ప్రకటనలో వెల్లడించారు. దీంతో ఆ కంపెనీలు తమ వ్యాపార కార్యకలాపాలు, ఆర్థిక లావాదేవీలు, నియామక విధానాలకు సంబంధించిన పత్రాలను తప్పనిసరిగా సమర్పించాల్సి ఉంటుంది. ఈ కంపెనీలు 'ఘోస్ట్' సంస్థలను సృష్టించి హెచ్-1బీ వీసాలను పొందేందుకు మోసపూరిత విధానాలను అనుసరించి ఉంటారని దర్యాప్తు అధికారులు అనుమానిస్తున్నారు. అయితే, ఆ కంపెనీలు ఏంటనే వివరాలను మాత్రం అటార్నీ జనరల్ కార్యాలయం వెల్లడించలేదు. హెచ్-1బీ వీసా కార్యక్రమం దుర్వినియోగంపై పెద్దఎత్తున ఆందోళనలు వ్యక్తమవుతోన్న వేళ.. టెక్సాస్ ఈ దర్యాప్తు చేపట్టడం స్థానికంగా ప్రాధాన్యం సంతరించు కుంది. ఇప్పటికే కొత్త హెచ్-1బీ వీసా దరఖాస్తులను తక్షణం నిలిపివేయాలని టెక్సాస్ గవర్నర్ గ్రెగ్ అబాట్ కీలక నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ సంస్థలు, విశ్వవిద్యాలయాలకు ఈ మేరకు ఆదేశాలు జారీ చేశారు. హెచ్-1బీ వీసాల దుర్వినియోగం అవుతో ందని, స్థానిక ఉద్యోగాలు అమెరికన్ కార్మికులకే చెందాలని ఈ నిర్ణయం తీసుకున్నట్లు గ్రెగ్ అబాట్ ప్రకటించారు. 2027 మే 31 వరకు ఈ నిర్ణయం అమలులో ఉంటుందన్నారు.

# జగన్ హయాంలో ఫిష్ ఆంధ్ర పేరుతో కోట్ల దోపిడీ

## మత్స్యకారులను పూర్తిగా మోసం చేశారు

## వ్యవసాయ శాఖ మంత్రి మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

విజయవాడ,

జగన్ హయాంలో ఫిష్ ఆంధ్ర పేరుతో కోట్ల రూపాయలు దోచుకున్నారని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ శాఖ మంత్రి మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఆగ్రహించారు. జగన్ హయాంలో చాలా బకాయిలు పెట్టడంతో ఆర్థిక ఇబ్బందులు ఉన్నాయని ఆయన తెలిపారు. ఈమేరకు వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ హయాంలోని ఐదేళ్లల్లో మత్స్యకారులకు తీరని అన్యాయం చేశారని ధ్వజమెత్తారు. వారికి కేటాయించిన డబ్బులు ఇతర వాటికి ఉపయోగించారని మండిపడ్డారు. వైసీపీ హయాంలో వల, తెప్ప ఏవీ ఇవ్వలేదని దుయ్యబట్టారు. చిరిగిన వలను కుట్టుకోవడానికి కూడా నిధులు ఇవ్వలేదని విమర్శించారు. విజయవాడలో గురువారం ఏపీ ఫిషరీస్ ఛైర్మన్, డైరెక్టర్ల ప్రమాణ స్వీకార సభ జరిగింది. ఏపీ ఆఫ్కాఫ్ ఛైర్మన్‌గా యాటగిరి రాంప్రసాద్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సభలో మంత్రులు అచ్చెన్నాయుడు, సవిత, ఎమ్మెల్యే మాధవి రెడ్డి, ఇతర నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అచ్చెన్నాయుడు మాట్లాడుతూ.. ఇతర రాష్ట్రాల్లో ఫిషరీస్ సొసైటీ వృద్ధి చెందిన తీరుపై అధ్యయనం చేస్తామని తెలిపారు. ఏపీలో మంచి ఫలితాలు సాధించేలా శిక్షణ ఇప్పిస్తామని చెప్పుకొచ్చారు. 2019కి ముందు చంద్రబాబు మత్స్యకారుల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేశారని ప్రస్తావించారు. కూటమి ప్రభుత్వంలో ఒక్కొక్కటిగా సరిచేస్తూ ముందుకు సాగుతున్నామన్నారు. పాత బకాయిలను కూడా ఈ ప్రభుత్వం చెల్లిస్తోందని మంత్రి స్పష్టం చేశారు. తమ ప్రభుత్వం అందించే సహకారంతో మత్స్యకారులు ఆర్థికంగా ఎదగాలని ఆకాంక్షించారు. ఛైర్మన్, డైరెక్టర్ అని కాకుండా అందరూ కలిసి మత్స్యకారులు అభివృద్ధి కోసం కృషి చేయాలని సూచించారు. బీసీల్లో ఉన్న అన్నికులాల వారు ఆర్థికంగా ఎదగాలనేదే కూటమి ప్రభుత్వ లక్ష్యమని వ్యాఖ్యాని ంచారు. జగన్ ప్రభుత్వం చేసిన దుర్మార్గాల వల్ల ఆర్థికంగా ఎన్నో ఇబ్బందులు వచ్చాయని తెలిపారు. వైసీపీ హయాంలో మత్స్యకారుడు చనిపోతే వారికి రూ.5లక్షల పరిహారం ఇవ్వలేదని మండిపడ్డారు. కానీ ప్రస్తుతం ఆర్థిక సాయం అందించామని తెలిపారు. ఈ 18 నెలల్లో మత్స్యకారులకు కూటమి ప్రభుత్వం ఎంతో సాయం అందించిందని వివరించారు. భవిష్యత్తులో ఈ ప్రభుత్వం మత్స్యకారులకు పూర్తిగా అండగా ఉంటుందని అచ్చెన్నాయుడు భరోసా కల్పించారు.

# పార్టీ మార్పు ప్రచారం.. రాహుల్‌తో శశిథరూర్ భేటీ..

న్యూఢిల్లీ,

కేంద్రంలోని బీజేపీ అగ్రనేతలతో సత్సంబంధాలు కొనసాగిస్తున్నారంటూ కేంద్ర మాజీ మంత్రి, తిరువనంతపురం ఎంపీ శశిథరూర్‌పై కాంగ్రెస్ సీనియర్ నేతలు ఇప్పటికే విమర్శలు గుప్పిస్తున్నారు. అంతేకాదు.. ఆయనపై ప్రధాని మోదీ స్వయంగా ప్రశంసలు సైతం కురిపించారు. రేపు మాపో ఆయన బీజేపీ కండువా కప్పుకోనున్నారనే ప్రచారమూ జోరందుకుంది. ఈ నేపథ్యంలో కీలక పరిణామం చోటు చేసుకుంది. గురువారం పార్లమెంట్ ప్రాంగణంలో ఏఐసీసీ అధ్యక్షుడు, ఎంపీ మల్లికార్జున ఖర్గేతో పాటు లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీతో శశిథరూర్ సమావేశమయ్యారు. దాదాపు అరగంట పాటు వారితో ఈ భేటీ కొనసాగింది. గతేడాది పహల్గాం ఉగ్రదాడి అనంతరం కేంద్రం.. పాకిస్థాన్‌లోని ఉగ్ర సంస్థల లక్ష్యంగా ఆపరేషన్ సిందూర్ నిర్వహించింది. దీంతో మోదీ ప్రభుత్వంపై శశిథరూర్ ప్రశంసల జల్లు కురిపించారు. అలాగే పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో ఆపరేషన్ సిందూర్ నిర్వహించాల్సి వచ్చిందంటూ ప్రపంచంలోని వివిధ దేశాలకు తెలియజేయాలని కేంద్రం నిర్ణయించింది. అందుకు ఎంపీలతో కూడిన పలు ప్రతినిధి బృందాలను ఆయా దేశాలకు పంపాలని భావించింది. ఆ బృందంలో సభ్యులుగా మీ పార్టీ ఎంపీలను ఎంపిక చేసి జాబితా ఇవ్వాలంటూ కాంగ్రెస్‌కు సూచించింది. పలువురు ఎంపీలతో కూడిన జాబితాను కేంద్రానికి కాంగ్రెస్ పార్టీ అందించింది. ఆ జాబితాలో శశిథరూర్ పేరును కాంగ్రెస్ పార్టీ చేర్చలేదు. కానీ ఒక ప్రతినిధి బృందంలో శశిథరూర్ పేరును కేంద్రం చేర్చింది. దీనిపై కాంగ్రెస్ పార్టీ ఆగ్రహం వ్యక్తం చేసింది. ఆయనను ఎలా ఎంపిక చేస్తారంటూ కేంద్రం వైఖరిని ఆ పార్టీ నిలదీ సింది. ఆ క్రమంలో కాంగ్రెస్ పార్టీలో శశిథరూర్ పాత్ర దాదాపుగా బలహీనంగా మారింది. బీజేపీలోకి శశిథరూర్ వెళ్లిపోతున్నారంటూ ఒక ప్రచారం సైతం ఊపందుకొంది. అలాంటి వేళ పార్టీ అగ్రనేతలు రాహుల్, మల్లికార్జున ఖర్గేతో శశిథరూర్ సమావేశం కావడం ప్రాధాన్యతను సంతరించుకుంది. అయితే ఈ భేటీలో పార్టీ మార్పుపై జరుగుతున్న ప్రచారం నేపథ్యంలో వారిద్దరికి ఎంపీ శశిథరూర్ వివరణ ఇచ్చినట్లు తెలుస్తోంది.